క్లుప్తంగా

టీఎస్ యూటీఎఫ్ మండల కార్యవర్గం

పాన్‌గల్: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు రవిప్రసాద్‌గౌడు, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మల్లేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రాముడు, ఉపాధ్యక్షులుగా తిరుమలేష్‌చారి, చెన్నమ్మ కోశాధికారిగా కృష్ణ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా అక్బర్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కృష్ణ, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్‌గా మధు, కార్యదర్శులుగా రఘురాం, నాగరాజు, సంధ్యారాణి, వెంకటేష్, వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు హమీద్, వెంకటేష్, మురళీ, లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడు, వెంకటేష్, రామన్‌గౌడు, మండల నాయకులు పాల్గొన్నారు.

సింహగర్జనకు బయలుదేరిన నాయకులు



వీపనగండ్ల: మాలల హక్కుల పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని మాల సంఘం నాయకులు ఆదివారం తరలివెళ్లారు. రామేశ్వర్‌రావు, నాగముని, విజయ్, దాసు, చిన్ని కృష్ణ ఉన్నారు.

ఆత్మకూర్: ఆత్మకూర్ నుంచి నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో రఘు, శంకర్, నాగరాజు, ఆనంద్, కురుమూర్తి, రవీందర్, రాము, సంజ య్, వినయ్, కల్యాణ్, వినయ్, శ్రీకాంత్, పురేందర్, రితీష్, చందు ఉన్నారు.

అమరచింత: మండల కేంద్రం నుంచి మాలల ఐక్యవేదిక నాయకులు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వీద విష్ణు, రామ్మూర్తి, రాములు, రామస్వామి, రమేష్, భార్గవ్, రంగన్న, పవన్ కుమార్, శేఖర్, ప్రశాంత్, పలువురు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన



వీపనగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ఆదివారం ప్రజా విజయోత్సవాల కళాయాత్రలో భాగంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం సభ్యులు తమ ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కలిపించారు. రైతుల కళ్లాల వద్ద కళారూపాలను ప్రదర్శిస్తూ మహాలక్ష్మీ పథకం, 500 రూ.ల బోనస్, వడ్డీలేని రుణాలు, రైతు రుణ మాఫీ తదితర సంక్షేమ పథకాలపై కళారూపాలను ప్రదర్శించడం పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో కళాబృందం టీం లీడర్ గుడిసె శివలింగం, కళాకారులు శ్రీనివాసులు, కృష్ణయ్య, నర్సింహా, రాజు, సువర్ణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలు కాల్చితే రైతులు నష్టపోతారు

వీపనగండ్ల: వరిపంటను కోసిన తర్వాత మిగిలిపోయే కొయ్యలను కాల్చడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని మండల వ్యవసాయ అధికారి దాకేశ్వర్‌గౌడ్ అన్నారు. కొయ్యలను కాల్చడం వల్ల అధిక దిగుబడికి సహాయపడే క్రిములు, కీటకాలు చనిపోవడమే కాకుండా భూసారం తగ్గిపోతుందని ఆయన అన్నారు. కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారుల ద్వారా రైతులకు పలుమార్లు అవగాహన కలిపించామని ఆయన అన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం



అమరచింత: కార్తీకమాసంలో చేసే దీపారాధన యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు కార్తీకమాసం ఆదివారంతో ముగుస్తుండటంతో పట్టణంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం, అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ, పెబ్బేరు కమిటీ, మద్దిగట్ల కమిటీల అధ్యక్షులు, సభ్యులు విజయ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాఘవేంద్ర, నరేందర్, పురుషోత్తం, రామచంద్రయ్య, బాలకృష్ణ, పద్మ, శాంతి, అనిత, జ్యోతి, శైలజ పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీ లేనట్టేనా?

- ఖిల్లాఘనపురం మండలంలో కేవలం మూడు చెరువులకు మాత్రమే పంపిణీ
- ఈ ఏడాది సీజన్ ముగుస్తుండడంతో ఆశలు అడియాసలే..
- ప్రైవేట్‌గా కొనుగోలు చేసి వదులుకున్న మత్స్యకారులు



సోళీపురం చెరువులో చేపపిల్లలు వదులుతున్న అధికారులు, సంఘం సభ్యులు(ఫైల్)



కమాలొద్దీన్‌పూర్ చెరువులో చేపపిల్లలను వదులుతున్న అధికారులు, సంఘం సభ్యులు(ఫైల్)

ఖిల్లాఘనపురం: తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం వర్షాకాలం ఆరంభంలో ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం ఖిల్లాఘనపురం మండలంలో అమలుకు నోచుకోలేదు. వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పుడు, అప్పుడు అంటూ అధికారులు చెప్పడంతో ఎదురు చూసిన మత్స్యకారులు, ఇక ఈ సారి ప్రభుత్వం నుంచి ఉచితంగా చేపపిల్లల పంపిణీ ఉండదని ఆశలు వదులుకుంటున్నారు.

'ఖిల్లా' లో 115 చెరువులు..

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కలుపుకుని అధికారుల లెక్కల ప్రకారం మొత్తం 115 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఈ చెరువులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత చెరువుల ఆయకట్టును బట్టి ఉచిత చేపపిల్లలను ప్రభుత్వం అందించేది. ఈ ఏడాది ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీ చేయలేదు. సీజన్ దాటడంతో చేసేది లేక ఆంధ్రా నుంచి రూ.లక్షలు వెచ్చించి చేపపిల్లలు కొనుగోలు చేయాల్సి వచ్చింది.

మూడు చెరువుల్లో మాత్రమే చేపపిల్లల పంపిణీ

మండంలో మొత్తం 115 చెరువులు ఉండగా ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా కేవలం మూడు చెరువులకు మాత్రమే చేపపిల్లలు వదిలారు. మండలంలోని మానాజీపేటలో మొత్తం చెరువులు, కుంటలు 12 ఉండగా, ఒక్క పెద్ద చెరువు లో 28 వేలు, సోళీపురంలో మొత్తం నాలుగు చెరువులు, కుంటలు ఉండగా, ఒక్క పెద్ద చెరువులో మాత్రమే లక్షా నలభైవేల చేపపిల్లలు వదిలారు. కమాలోద్దీన్‌పూర్ నాగసముద్రం చెరువులో 98 వేల చేపపిల్లలు వదిలారు. ఈ మూడు చెరువుల ఆయకట్టు ఎక్కువగా ఉండటంతో 80–100 ఎంఎం సైజు చేపపిల్లలను వదలడం జరిగింది. మిగతా 112 చెరువుల్లో 35–40 సైజు చేపపిల్లలను నేటి వరకు వదులలేదు. దీంతో మండలంలో మత్స్యకారులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

ఉచిత చేపపిల్లలు ఇవ్వలేదు..



మా గ్రామంలో గంగచెరువు, నెరెడుచెరువు, వేములవాని చెరువులతో పాటుగా మరో నాలుగు కుంటలున్నాయి. ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుంచి 1.20 లక్షల ఉచిత చేపపిల్లలను మత్స్యశాఖ నుంచి ఇచ్చేవారు. ఈ సంవత్సరం ఒక్క చేపపిల్లను కూడా ఇవ్వలేదు. చేసేది లేక మేమే సంఘం సభ్యులందరం డబ్బులు పోగేసుకొని ఆంధ్రా ప్రాంతం నుంచి 1.20 లక్షల చేపపిల్లలను కొని తీసుకొచ్చి చెరువుల్లో వదిలాము.

– కంపిళ్ల లక్ష్మయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు మామిడిమాడ

చేప పిల్లలు ఇవ్వక పోవడం బాధాకరం



ప్రభుత్వం మత్స్యకారులకు ఇవ్వాల్సిన ఉచిత చేపపిల్లలను ఇవ్వక పోవడం బాధాకరం. మాకు ప్రభుత్వం నుంచి అందుతున్న ఈ పథకాన్ని అమలు చేయకపోవడంతో మా సంఘం సభ్యులం డబ్బు పోగు చేసి చేపపిల్లలను తెచ్చుకున్నాం.

– బద్రు, మత్స్యకారుల సంఘం గ్రామ అధ్యక్షులు తిర్మలాయపల్లి

టెండర్ వేసేందుకు ముందుకు రాలేదు



ప్రభుత్వం నుంచి రెండు రకాల సైజులో ప్రతి సంవత్సరం చేపపిల్లలను మత్స్యకారులకు అందించడం జరుగుతుంది. 80–100 ఎంఎం సైజు చేపపిల్లలకు మాత్రమే టెండర్ వేశారు. ప్రభుత్వం ఈ సైజు చేపపిల్లలను పెద్ద చెరువులకు 50 శాతం ఇవ్వాలని చెప్పడంతో అదేవిధంగా ఇచ్చాం. చిన్న చెరువులు, కుంటల్లో వదిలే 35–40 సైజు చేపపిల్లలకు టెండర్ వేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అందుకే ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో చిన్నసైజు చేపపిల్లలను చెరువుల్లో వదలలేదు.

– భరత్, జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ అధికారి, వనపర్తి

ఘనంగా అమావాస్య పూజలు



బాలకిష్టాపూర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు



నాగల్‌కడ్మూర్‌లో హోమం నిర్వహిస్తున్న భక్తులు

వనపర్తి రూరల్: మండలంలోని అచ్యుతాపురంలోని గుంటి పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఉదయం ఆలయంలో స్వామివారికి అభిషేకం, అర్చన, నైవేద్యం, మహామంగళారతి, మంత్రపుష్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు మణ్యం,రాధ దంపతులు, వినోద్, మౌనిక దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రమేష్‌శర్మ, నవీన్‌శర్మ, గురుస్వామి నరేందర్‌స్వామి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ శారద, ఆశన్న నాయుడు అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని వీరన్నగుట్టపై వెలసిన భద్రకాళి సమేత వీరభద్రస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆత్మకూర్: మండలంలోని బాలకిష్టాపూర్ గ్రామశివారులో ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీసర్పంచులు సత్యన్న, తుకారంనాయక్, నిర్వాహకులు మాసన్న, చిరంజీవీ, గాంగ్యానాయక్, సుభాష్ నాయక్, భక్తులు పాల్గొన్నారు.

అమరచింత: మండలంలోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని నాగల్‌కడ్మూర్ గ్రామంలోని దేవేంద్రచార్యుల మఠంలో ప్రత్యేక హోమం, అన్నదానం నిర్వహించారు. పట్టణంలోని వేంకటేశ్వర ఆలయంతో పాటు శివచౌడేశ్వరి ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మహంకాళి శ్రీనివాసు లు, గంగాధర్‌ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు.



వీరభద్ర స్వామి దేవాలయం దగ్గర భక్తులకు అన్నదానం



అమరచింతలో బిక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములు

రాష్ట్రస్థాయి పరుగుపందెంలో 'ఖిల్లా' విద్యార్థి ప్రతిభ



ఖిల్లాఘనపురం: ఖిల్లాఘనపురం గ్రామానికి చెందిన ఎరుకలి తిర్పతయ్య కుమారుడు ఎరుకలి మహేష్ 10 రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. ఆదివారం మంచిర్యాలలో నిర్వహించిన ఈ పోటీల్లో 50 మీటర్ల రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పరుగుపందెం పోటీల్లో మహేష్ ద్వితీయ స్థానంలో నిలిచాడని క్రాంతి క్రీడా అసోసియేషన్ సభ్యులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని తల్లిదండ్రులతో పాటుగా అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు అభినందించారు.

డ్రైవర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి



ఖిల్లాఘనపురం: మండలంలోని మామిడిమాడ గ్రామానికి చెందిన ఆర్‌టీసీ డ్రైవర్ అనెమోని శ్రీనివాసులుకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని మెడికోవర్ ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆస్పత్రికి బాధితుడిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి ఉన్నాడు.

నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్

పాన్‌గల్: మండలంలోని రేమద్దుల ఉన్నత పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న అదనపు గదుల నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం చలో కలెక్టరేట్ పాదయాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. రేమద్దుల ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 160 మంది విద్యనభ్యసిస్తున్నారన్నారు. సరైన గదుల్లేక తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు ఒకే దగ్గర బోధన అందిస్తున్నారన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన అదనపు గదుల నిర్మాణం ముందుకు సాగడం లేదన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాదయాత్రలో విద్యార్థులు, యువకులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వెంకటేష్, అజయ్, శివ, దినేష్ ఉన్నారు.

అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి



మదనాపురం: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య అంటూ గ్రామస్తులు కొనియాడారు. ఆదివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని రామన్‌పాడులో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 'జై తెలంగాణ జై జై తెలంగాణ' అంటూ సర్వీస్ తుపాకీతో కణతపై కాల్చుకొని వీర మరణం పొంది తెలంగాణ తొలి అమరుడయ్యారని పేర్కొన్నారు. అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ఆరాధన ఉత్సవాలు



ఆత్మకూర్: ఆత్మకూర్‌లోని బెత్లెహేం ఎంబీ చర్చిలో డిసెంబర్ మొదటి ఆదివారం సందర్భంగా పరిశుద్ధ దినముగా ప్రత్యేకారాధన ఉత్సవాలను నిర్వహించారు. పాస్టర్ రేవా సీఏ జర్మియా ఆధ్వర్యంలో బైబిల్ సూక్తులు వినిపించి, ప్రత్యేక ప్రార్థన చేశారు. ఏసుక్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకుడు గొల్ల రామకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో క్రైస్తవులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యం

- వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు



బీచుపల్లి దంపతులను సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలు

ఆత్మకూర్: బలవంతుల నుంచి బలహీనులను కాపాడడం ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యం, విధినిర్వహనలో భాగమని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పదవీ విరమణ పొందిన ఆత్మకూర్ ఏఎస్‌ఐ బీచుపల్లిని పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. బీచుపల్లి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని వివిధ పోలీస్‌స్టేషన్లలో 36 ఏళ్లపాటు అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కుటుంబ సభ్యులకు సమయమిచ్చి సేవా కార్యక్రమాలు చేపడుతూ జీవితాన్ని హాయిగా గడపాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పూలమాలలు, షాలువాలతో ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ శివకుమార్, ఎస్‌ఐలు నరేందర్, శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, రవి కుమార్‌యాదవ్, శ్రీను, తులసీరాజ్ యాదవ్, ఏఎస్‌ఐ బీచుపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వనపర్తిలో మాట్లాడుతున్న డీఈఓ అబ్దుల్ ఘనీ



కొత్తకోటలో..

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణ ప్రజా ప్రభు త్వం సంవత్సర కాలంలో చేపట్టిన కార్యక్రమా లపై 'ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాలు' అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించినట్టు ఎంఈఓ మద్దిలేటి తెలిపారు. ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల నుంచి తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు పాల్గొన్నారు. బహుమతుల ప్రదానోత్సవా నికి జిల్లా విద్యాశాఖ అధికారి మహ్మద్ అబ్దుల్ ఘనీ హాజరై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ ఎస్.చంద్రశేఖర్, ఏసీజీఈ కె.గణేష్ కుమార్, ఏఎంఓ మహానంది, జీసీడీవో శుభలక్ష్మి, గోపాల్‌పేట ఎంఈఓ శ్రీనివాస్‌గౌడ్, జీ హెచ్‌ఎం ఎం.శంకరయ్య, ఆర్. వరలక్ష్మి, డీఎస్ఓ శ్రీనివాసులు, వనపర్తి మండల సీఆర్పీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

- కొత్తకోట పట్టణంలోని ఎంఆర్‌సీ భవనంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభానికి ముందు జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ యుగంధర్ పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.
- మదనాపురం మండల వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ షేక్ ఫరూక్ హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- పాన్‌గల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు.
- అమరచింత పట్టణంలోని డీఎంఆర్ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎంఈఓ భాస్కర్ సింగ్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- ఖిల్లాఘనపురం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎంఈఓ జయశంకర్ విజేతలకు బహుమతులు అందించారు.
- ఆత్మకూర్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ కొండాపురం బాలరాజు, కాంప్లెక్స్ జీహెచ్‌ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, జీహెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- వీపనగండ్ల ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలో వీపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జయవర్ధన్ ప్రథమ బహుమతి గెలుచుకోగా, తూముకుంట పాఠశాలకు చెందిన శ్రీవల్లి ద్వితీయ, కేజీబీవీకి విద్యార్థిని హర్షియా తృతీయ స్థానంలో నిలిచారు.



ఆత్మకూర్‌లో..



వీపనగండ్లలో మాట్లాడుతున్న నర్సింహులు



ఖిల్లాఘనపురంలో..

భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలి

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని గణపసముద్రం రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు లగచర్ల గ్రామ రైతుల మాదిగా పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. లగచర్ల గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులకు ఇస్తున్నట్లుగా ఖిల్లాఘనపురం రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇక్కడి రైతులకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.

'పది' పరీక్షలకు సిద్ధం కావాలి



పదో తరగతి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

పాన్‌గల్: పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యానికి అనుగుణంగా వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు మల్లేష్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను, మండలంలోని బహదూర్‌గూడెం, బండపల్లి, గోప్లాపూర్ గ్రామాల్లో పదో తరగతి విద్యార్థుల ఇళ్లను సందర్శించి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికతో చదువాలని, వార్షిక పరీక్షల వరకు టీవీ, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

గురుకుల పాఠశాలలో బీఆర్ఎస్వీ నేతల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

వనపర్తి రూరల్: బీఆర్ఎస్ రాష్ట వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని చిట్యాల గ్రామ శివారులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల వసతి గృహాన్ని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు హేమంత్, ఇన్‌చార్జిలు గట్టు శివయాదవ్, టి అమరేందర్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వసతి గృహంలోని స్టోర్ రూంను, కిచన్‌గది, వంట సరుకులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. చలికాలం వచ్చిన స్వెటర్లు, దుపట్లు అందలేదని, కొత్త మెనూ ఇంప్లిమెంటేషన్ అమలు కాలేదన్నారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఆరు నెలలుగా అందడం లేదని వివరించారు. పోలీసులు పాఠశాలకు చేరుకొని విద్యార్థులను గదులోకి పంపియడంతో పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు లక్ష్మన్‌గౌడ్, శివప్రసాద్‌గౌడ్, సూర్యరెడ్డి, అఖిలేందర్, విశాల్, అజిత్ షరీఫ్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు వచ్చిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు



కొత్తకోటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న పి.ప్రశాంత్

కొత్తకోట రూరల్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అమిస్తాపూర్‌లో నిర్వహించిన రైతు పండుగ బహిరంగ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్ అన్నారు. రైతు విజయోత్సవ సభ విజయవంతంపై ఆదివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు విజయోత్సవ సభ ద్వారా ప్రజాతంత్ర, లౌకిక, వామపక్ష శక్తులకు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్త ఊపు ఇచ్చినట్టయిందన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గొల్ల బాబు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణారెడ్డి, బీచుపల్లి యాదవ్, కో ఆప్షన్ సభ్యులు జేఎం. మిషేక్, మోహన్‌రెడ్డి, సంద వెంకటేష్, మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు అజాజ్ అల్లి, టౌన్ యూత్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, చాంద్ పాషా, సలీమ్, మైన్ ఉన్నారు.